# మెరుగైన వసతులు కల్పిస్తాం

- రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి

అమీర్ పేట్, ఫిబ్రవరి 27: సనత్ నగర్ డివిజన్ లో రూ.78 లక్షల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. జెక్ కాలనీలో రూ.58 లక్షలు, సనత్ నగర్ బస్ టెర్మినల్ సమీపంలోని ఫరాష హోటల్ నుంచి ఫ్లై ఓవర్ కింది వరకు రూ.19.80 లక్షలతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులకు ఆయా కాలనీలకు చెందిన ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనత్ నగర్ డివిజన్ లో గత దశాబ్ద కాలంలో వందల కోట్ల నిధులు వెచ్చించి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గత బీఆర్ ఎస్ హయాంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేయూత వల్లే డివిజన్ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెక్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డీఆర్ఎస్ చందుతోపాటు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు పురుమాని మల్లారెడ్డి, ఖలీల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



జెక్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి

## ఎంఈడీ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేసి తమ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 24వ తేదీలోగా తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవాలని సూచించారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 27: టీఎస్ ఎస్ పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కెవి బౌద్ధనగర్, జామై ఉస్మానియా ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనునట్లు అజాంబాద్ డివిజన్ ఏడీఈ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బౌద్ధనగర్ ఫీడర్ పరిధిలోని బౌద్ధనగర్, కౌసర్ మసీద్, వారాసిగూడ, ఆర్ట్స్ కాలేజీ, బాలాజీ కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:30 నుంచి 2గంటల వరకు జామై ఉస్మానియా ఫీడర్ పరిధిలోని జమై ఉస్మానియా, ఎస్ బీహెచ్ కాలనీ, లలితనగర్, అంబర్ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

## విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి



సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రతినిధులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని తల్లుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే కేటాయించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో గురువారం ప్రజల నుంచి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యారంగం చిన్నాభిన్నంగా తయారైందని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన సరిగా లేక విద్యాప్రమాణాలు దిగజరుతున్నాయని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక ప్రతినిధులు లక్ష్మినారాయణ, రమ, జమున, పుష్ప, శోభ, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు సువర్ణ, భాగ్య, సుమలత, లావణ్య, సౌజన్య పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారికి వసంతోత్సవం



కవాడిగూడ, ఫిబ్రవరి 27: భోలకపూర్ లోని చారిత్రక దేవునితోట భవాని శంకర ఆలయంలో గురువారం రాత్రి స్వామివారికి వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారిని బి.జ్యోతి పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, వివిధ ఫలాలతో రసాభిషేకం నిర్వహించారు. అనంతరం రుద్ర సహిత చండీ హోమం, తైలాభిషేకం, అన్నాభిషేకం జరిపారు. పూజా కార్యక్రమాల్లో దేవాలయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆండాలు, అర్చకులు విజయ్ కుమార్ శర్మ, రామకృష్ణ శాస్త్రి, సిబ్బంది సురేష్ కుమార్, లలిత పారాయణ సత్సంగ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



**చర్లపల్లి, ఫిబ్రవరి 27:** వ్యక్తి అదృశ్యమైన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మల్లాపూర్‌లో నివాసముండే దేరంగుల నాగరాజు (49) స్థానికంగా మేస్త్రీ పనులు చేస్తున్నాడు. కొంత కాలంగా నాగరాజు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు వైద్యం చేయిస్తున్నారు. అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే నాగరాజు గత నెల 28న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటికీ ఇంటికి రాకపోవడంతో అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## యూపీహెచ్‌సీకి చేయూత

కవాడిగూడ, ఫిబ్రవరి 27: ప్రపంచ స్వచ్ఛంద సంస్థ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ సంయుక్తంగా ముషీరాబాద్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)కి వాటర్ మోటర్‌ను అందజేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్‌కుమార్ సహకారంతో ఏర్పాటు చేసిన పంపు సెట్ మోటార్‌ను డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ అధ్యక్షుడు సతీష్, డాక్టర్ ఎం.మనోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరముందన్నారు. సరైన మంచినీటి సరఫరా ఉన్నప్పుడే ఇక్కడ సేవలు అందుకునే రోగులకు, సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణవేణి, జ్యోతిరాజా, లయన్ జయశ్రీ, ముషీరాబాద్ యూపీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి, ఏఎన్ఎంలు విజయ కుమారి, సునీత, పద్మలత, ల్యాబ్ టెక్నీషియన్ రత్నమాల, ఆశా కార్యకర్తలు రేణుక, రమ్య, సరిత, కృష్ణవేణి ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



ముషీరాబాద్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)కు వాటర్ మోటర్‌ను అందజేసి ప్రారంభిస్తున్న హిప్నో పద్మకమలాకర్


## మార్చి 1న ఉచిత కంటి వైద్య శిబిరం



డాక్టర్ రవీందర్‌గౌడ్

అమీర్‌పేట్, ఫిబ్రవరి 27: లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్‌నగర్, సంకేత్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా మార్చి 1న సనత్‌నగర్‌లోని వెజిటేబుల్ మార్కెట్ గ్రౌండ్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. సరోజినీ దేవి కంటి ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్, శంకర్ నేత్రాలయ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ నేతృత్వంలో జరిగే ఉచిత వైద్య శిబిరం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పరీక్షలు చేయించుకునే వారికి అవసరమైతే కంటి అద్దాలు, అత్యవసరమైతే ఉచితంగా కంటి శస్త్ర చికిత్స కూడా నిర్వహిస్తామని డాక్టర్ రవీందర్‌గౌడ్ తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంకేత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మురళి ఫణి కోరారు.

## ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉత్తరాల ఉద్యమం కొనసాగిస్తాం



ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27:** సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమాన్ని ప్రభుత్వం దిగివచ్చే వరకు కొనసాగించాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్‌అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద సేవ్ గురుకుల్ ఉద్యమంలో భాగంగా పూర్వ విద్యార్థి దాసరి గణేశ్ యాదవ్ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను స్పీడ్ పోస్టు చేశారు. గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించే వరకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్ కుమార్, కొత్తకొండ వెంకటేశ్, మానుక కుమార్, అందెల అభిలాష్ యాదవ్, బాల కృష్ణ, నర్సింగ్, లంబ శేఖర్, అహ్మద్, ప్రసన్న, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యోత్సవాలు



ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులతో అతిథులు

బేగంపేట, ఫిబ్రవరి 27: ప్రకాష్‌నగర్ రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా దత్త కూచిపూడి నాట్య కళాక్షేత్రం వారి నాట్య ప్రదర్శన నాట్యమయూరి బిరుదాంకితురాలు కుమారి పావని మఠం ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా గద్వాల్ అడిషనల్ ఎస్పీ సాంబయ్య, బేగంపేట సీఐ రామయ్య, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, ఎస్సై వరలక్ష్మి, శ్రీనివాస్, భూలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణదాత విశాల్ సూదం, ఆలయ ప్రధాన అర్చకులు మఠం సదాశివం పాల్గొని చిన్నారులకు బహుమతులు అందజేశారు.

## నిర్వీర్యం అవుతున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు



హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 27: దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నిరుద్యోగ సమస్యను మరింత పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, నగర కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ ఆరోపించారు. చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి సందర్భంగా గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో ఆజాద్ చంద్రశేఖర్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ ముష్కరుల బానిస సంకెళ్ల నుండి దేశ విముక్తి కోసం పోరాడిన యోధుడు ఆజాద్ చంద్రశేఖర్ అని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని యువత పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, నేతలు షేక్ మహమూద్, కల్యాణ్, అనిల్ కుమార్, వంశీ, బాలు, విజయ్, అరుణ్, లక్ష్మణ్, శరత్, ఏఐటీయూసీ నేత చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్, ఫిబ్రవరి27: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శనను వీక్షించేందుకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 5 ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు వీక్షించేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బస్సులను ఏర్పాటుచేసి వారిని గురువారం పం పించారు. దీంతో విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్, నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేష్, రాము యాదవ్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, ఉపేందర్, బైరు అనిల్, సాయిగౌడ్, నర్సింగ్, వాసు, బాలకృష్ణ, వినీత్, సంతోష్ గుప్త, నవాబ్, శివగౌడ్, సుమన్ పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



విక్రమ్ (ఫైల్)

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27: ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నామాలగుండు బాపన్ బస్తీకి చెందిన ఎం.శంకర్ వ్యాపారి. ఆయన కుమారుడు ఎం.విక్రమ్ డిగ్రీ పూర్తిచేసి ఖాళీగా ఉంటున్నాడు. అయితే ఈ నెల 3న విక్రమ్ ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం శంకర్ అల్లుడు సాయికుమార్ నుంచి ఆయనకు కాల్ వచ్చింది. విక్రమ్ తన వద్ద నుంచి రూ.12 లక్షలు తీసుకున్నాడని, ఇవ్వమని ఫోన్ చేస్తే విక్రమ్ స్విచ్ ఆఫ్‌వస్తుందని శంకర్ కు తెలిపారు. దీంతో శంకర్ వెంటనే విక్రమ్ కు ఫోన్ చేశాడు. స్విచ్ ఆఫ్‌రావడంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే బంధువుల, స్నేహితుల ఇళ్లలో వాకబు చేశాడు. ఫలితం లేకపోవడంతో చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27: ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలబడిన వాహనాన్ని ర్యాష్ డ్రైవింగ్‌తో వచ్చిన కారు ఢీకొట్టడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఆనంద్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న వి.నాగరాజు(27) అనే యువకుడు ప్రైవేటు సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 24న బంజారాహిల్స్ మీదుగా శ్రీనగర్ కాలనీ వైపునకు బైక్ మీద వెళ్తుండగా సిగ్నల్ వద్ద ఆగాడు. అదే సమయంలో ఎడమవైపునుంచి వేగంగా వచ్చిన కారు నాగరాజు బైక్‌ను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రిలో చేర్చగా మెడ ఎముక విరిగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఈమేరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజు గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 2న ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27: కూకట్‌పల్లి రాందేవరావ్ వైద్యశాలలో మార్చి 2న ఉచిత డెర్మటాలజీ, ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సీఈఓ యోబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశాల ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు స్వాతి, శ్రీహర్ష ల పర్యవేక్షణలో వైద్యసేవలు చేపడుతామని అన్నారు.

## ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే



మట్టి తొలగింపు పనులను పర్యవేక్షిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శంకర్, తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 27: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుండే ప్రజాప్రతినిధి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అని బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ అన్నారు. రాంనగర్ డివిజన్లోని నెహ్రూ నగర్ –ఏ బస్తీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్, పార్టీ యువ నాయకుడు ముఠా జై సింహాను ఇటీవలే ఆ బస్తీ వాసులు కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్.. సమస్యలను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం జీహెచ్ఎంసీ సిబ్బంది మట్టి కుప్పలను తొలగించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముందుంటారని పేర్కొన్నారు. అదేవిధంగా ముఠా జైసింహ కూడా ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తారని అన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు బస్తీవాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కళ్యాణ్‌నాయక్, ప్రేమ్‌కుమార్ ముదిరాజ్, రాజు, సందీప్, చైతన్య ప్రవీణ్, నెహ్రూ నగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఇలా సీజ్.. అలా బకాయి చెల్లింపు



జీహెచ్ఎంసీ అధికారులకు రూ.10 లక్షల ఆస్తి పన్ను చెక్కును అందజేస్తున్న యజమానులు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 27: ఆస్తిపన్ను వసూలును అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఈ ఏడాది చెల్లింపులకు మార్చి 31తో గడువు ముగియనుండడంతో జీహెచ్ఎంసీ అధికారులు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలులో వేగంపెంచారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో నెల రోజులే సమయం ఉండడంతో నిర్దేశిత లక్ష్యాన్ని చేరేందుకు దూకుడు పెంచారు. గురువారం యూసుఫ్‌గూడ సర్కిల్ ఎర్రగడ్డలో రూ.10 లక్షలకు పైగా ప్రాపర్టీ ట్యాక్స్ బకాయి వున్న ఓ కార్ఖానాను ఏఎంసీలు కమల్, బాలరాజ్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. జీహెచ్ఎంసీ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం, బిల్ కలెక్టర్ షేక్ మొయిన్ సంబంధిత సంస్థకు తాళం వేశారు. దీంతో యజమాని దిగివచ్చి పాత బకాయితో పాటు ఈ ఏడాదికి సంబంధించిన ప్రాపర్టీ ట్యాక్స్ మొత్తం చెల్లించినట్లు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ 19వ సర్కిల్‌లోని యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళరావు నగర్, బోరబండ, ఎర్రగడ్డ వార్డుల్లో 9 డాకెట్స్‌గా వసూలును ముమ్మరం చేస్తున్నారు. గడువు లోపు బకాయిలు చెల్లించని వారి ఆస్తులు జప్తు చేస్తామని డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా హెచ్చరించారు. ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి అపరాధ రుసుం నుంచి మినహాయింపు పొందాలని కోరారు.

## కాలనీల అభివృద్ధికి తోడ్పాటునందిస్తా

మియాపూర్, ఫిబ్రవరి 27: కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మి యాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ప్రజలను భాగస్వా మ్యం చేస్తూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీ నూతన సంక్షే మ సంఘం ప్రతినిధులు కార్పొరేటర్‌ను గురువారం ఆయన కార్యాలయంలో క లుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను ఆయన అభినందించారు. కాలనీలో డ్రైనేజీలు, తాగునీరు, అంతర్గ త రహదారులు, మెరుగైన విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత అందిస్తానని, ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలి సూచించారు. సామాజికంగా కాలనీ ప్రజల్లో చైతన్యాన్ని నింపి అభివృద్ధి పనుల్లో భాగస్వాములు అయ్యేలా చైతన్య పరచాలని కా ర్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మణ్, విక్ర మ్, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో వసతులు కల్పించాలి



బండ్లగూడలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ, ఫిబ్రవరి 27: ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని కమిషనర్ శరత్ చంద్ర కళాశాల యజమానులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే నెల 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రమైన విజ్ఞాన్ కళాశాలలో చైర్మన్ గౌరీ సతీష్‌తో కలిసి గురువారం కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలో వసతుల ఏర్పాట్ల గురించి కళాశాల యజమానులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పరీక్షా సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కళాశాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు.

## యువకుడి రిమాండ్



శ్రీధర్ (ఫైల్ )

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27:** గంజాయి మత్తులో ఐదేండ్ల చిన్నా రిపట్ల అస భ్యక రంగా ప్రవర్తించిన ఓ యువకున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్ కేసర్ పట్టణానికి చెంది న కావటి శ్రీధర్ ఇంటి ముందు ఆడు కుంటున్న ఓ బాలిక (5)కు మాయమా టలు చెప్పి స్థానికంగా ఉన్న చెట్లపొదల్లోకి తీసుకెళ్లాడు. దుస్తు లు విప్పి అసభ్యంగా ప్రవర్తించడంతో బాలి క కేకలు వేసింది. దీంతో స్థాని కులు గమనించి ఆ యువకున్ని పట్టుకుని దేహ శుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమా చారం అందించి అప్పగించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు యువకున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యా ప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.